# విటమిన్ డికి ఏది మంచిది ?




మన దేశంలో తగినంత సూర్యరశ్మి ఉన్నప్పటికీ 70 నుండి 80 శాతం మంది ప్రజలు విటమిన్ డి లోపంతో బాధపడుతుంటారు. అయితే సూర్యకిరణాలు విటమిన్ డికి ఉత్తమ వనరుగా చెబుతారు నిపుణులు. ఉదయపు సూర్యకిరణాలు శరీరం పై పడడం వలన శరీరంలో విటమిన్ డి వేగంగా ఉత్పత్తి అవుతుందని వైద్యులు చెబుతున్నారు. విటమిన్ డి మన శరీరానికి చాలా ముఖ్యం. దీని లోపం వల్ల ఎముకల్లో బలహీనత, అలసట మొదలవుతుంది. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి విటమిన్ డి చాలా అవసరం. %చీ×ు% అంటే నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నివేదిక ప్రకారం, ఒక సంవత్సరం నుండి 70 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిలో విటమిన్ డి 50 నానోమోల్స్/లీటర్ నుంచి 125 నానోమోల్స్/లీటర్ మధ్య ఉండాలి. దీని కంటే తక్కువ స్థాయిలు విటమిన్ డి లోపం వర్గంలోకి వస్తాయంటున్నారు నిపుణులు. శరీరంలో విటమిన్ డి లోపం ఉన్నప్పుడు వైద్యులు ఈ లోపాన్ని విటమిన్ డి సప్లిమెంట్లతో భర్తీ చేస్తారు. అయితే విటమిన్ డి సూర్యకిరణాల నుండి పొందితే మంచిదా లేదా సప్లిమెంట్లను తీసుకుంటే మంచిదా అని ఈ రెండింటిలో విటమిన్ %ణ% ఉత్పాదనకు ఏది మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం. ఇటీవలి కాలంలో విటమిన్ డి గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. ఎందుకంటే ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు దాని లోపంతో బాధపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం క్రమరహిత జీవనశైలి, బేసి పని గంటలు, ఎక్కువసేపు %ూజ% గదులలో గడపడం. దీని కారణంగా సూర్యరశ్మికి నిలబడటం తగ్గిపోతుంది. మన ఓపెన్ స్కిన్ ని సూర్యుని అతినీలలోహిత కిరణాలు తాకినప్పుడు, అది కిరణాల నుండి విటమిన్ డీని గ్రహిస్తుంది. చర్మంలో ఉన్న కొలెస్ట్రాల్‌ను విటమిన్ డిగా మారుస్తుందంటున్నారు నిపుణులు. అందుకే ఒక వ్యక్తి తగినంత సూర్యరశ్మిని తీసుకుంటే అతనికి విటమిన్ డి సప్లిమెంట్స్ అవసరం లేదని అంటారు. ఇప్పుడు సూర్యరశ్మి శరీరానికి తాకడం తగ్గిపోవడంతో ఈ సమస్య తలెత్తుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి, సప్లిమెంట్లు అవసరం అవుతున్నాయి. సహజంగా విటమిన్ డిని ఉత్పత్తి చేసుకోలేని వ్యక్తులు మాత్రమే ఈ సప్లిమెంట్లను ఉపయోగిస్తారు. కానీ మీరు తగినంత మొత్తంలో సూర్యకాంతి ఉన్న ప్రదేశంలో ఉన్నట్లయితే, ఈ సప్లిమెంట్ల పై ఆధారపడాల్సిన అవసరం లేదంటున్నారు. సప్లిమెంట్లకు బదులుగా ఉదయం కొన్ని నిమిషాలు సూర్య కిరణాలలో ఉండాలంటున్నారు నిపుణులు. సహజమైన సూర్యరశ్మిలో నిలబడితే శరీరానికి తగినంత విటమిన్ డి లభిస్తుంది. అప్పుడు సప్లిమెంట్లను తీసుకోవలసిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఈ సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల శరీరంలో అనేక దుష్ప్రభావాలు పెరుగుతాయంటున్నారు నిపుణులు.

# మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే..!

కుటుంబ బాధ్యతలు, ఇంట్లో పని, ఆఫీస్ వర్క్ లలో బిజీగా ఉండి మహిళలు ఆరోగ్యంపై అశ్రద్ధ పెడతారు. దీనివల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయి. చాలా మంది మహిళలు ఈరోజుల్లో ఎన్నో అనారోగ్య సమస్యలతో సతమవుతున్నారు. అయితే ఈరోజుల్లో ఎక్కువ మంది మహిళలు గుండె జబ్బులు, థైరాయిడ్ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వీటితో పాటు రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వంటివి కూడా మహిళలను వేధిస్తున్నాయి. ఎంత బిజీగా ఉన్నా మహిళలు ఆహార విషయంలో జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలి. కుటుంబ పనుల వల్ల చాలా మంది మహిళలు ఒక పూట తింటే మరొక పూట తినడం మానేస్తున్నారు. ఇలాంటి వాళ్లు డైలీ కొన్ని పదార్థాలను తీసుకోవాలి. వేర్లు ఉండే కూరగాయలు: దుంప జాతి అయిన బీట్ రూట్, క్యారట్, ముల్లంగి, చిలగడ దుంప వంటివి మహిళలు రోజువారీ డైట్ లో చేర్చుకోవాలి. ఇవి శరీరానికి మేలు చేయడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచడంలో ఉపయోగపడతాయి. ఇందులో ఉండే పొటాషియం, ఫొలేట్, విటమిన్ బి, విటమిన్ సి, ఫైబర్ చర్మం, కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉండటంలో ఉపయోగపడతాయి. పసుపు: యాంటీ ఇన్ ఫ్లమేటరీగా పని చేసే పసుపును మహిళలు తప్పకుండా డైట్ లో చేర్చుకోవాలి. ఇందులో ఉండే కర్కుమిన్ ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడుతుంది. ముఖ్యంగా గుండె జబ్బులు, అల్జీమర్స్, క్యాన్సర్ వంటివి రాకుండా కాపాడుతుంది. కాబట్టి మహిళలు పసుపుని తప్పకుండా డైట్ లో చేర్చుకోవాలి. సొయాబీన్స్: వీటిలో ఎక్కువగా ప్రోటీన్స్ ఉంటాయి. ఇవి మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఎలాంటి గుండె జబ్బులు, స్ట్రోక్, క్యాన్సర్, కరోనరీ హార్ట్ డిసీజ్, వంటివి రాకుండా కాపాడుతుంది. అలాగే ఎముకలు ఆరోగ్యంగా ఉండేలా చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.



# సూర్యోదయం తర్వాత కూడా నిద్రపోతే?



మారిన జీవనశైలి వల్ల ఈరోజుల్లో చాలా మంది సూర్యోదయం అయిన తరువాత నిద్ర లేస్తున్నారు. కొందరు అయితే సూర్యోదయం అవుతుంది అంటే నిద్ర పోతున్నారు. పూర్వం రోజుల్లో అందరు వేకువ జామునే నిద్ర లేచేవారు. రాత్రి కూడా తొందరగా తిని నిద్రపోయేవారు. సూర్యోదయం కాకముందు లేవడం వల్ల రోజంతా ఫ్రెష్ గా ఉంటారు. బాడీ సిక్నెస్ లేకుండా యాక్టీవ్ గా ఉంటారు. అదే సూర్యోదయం తర్వాత లేస్తే.. రోజంతా చిరాకుగా ఉంటుంది. ఏ పని కూడా తొందరగా పూర్తి కాదు. అయితే సూర్యోదయం తరువాత లేస్తే కొన్ని అనారోగ్య సమస్యలు కూడా వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. సూర్యోదయం కంటే బ్రహ్మ ముహర్తంలో నిద్ర లేచి యోగా, మెడిటేషన్ వంటివి చేస్తే.. మనసుకు చాలా ప్రశాంతంగా ఉంటుంది. అయిన ఈరోజుల్లో చాలా మంది ఒత్తిడి, ఆందోళన వల్ల లేట్ గా నిద్ర పోతున్నారు. అందరూ లేచే సమయానికి కొందరు నిద్రపోతున్నారు. మారుతున్న జీవన శైలి వల్ల ఎక్కువ మంది నైట్ షిఫ్ట్ లు చేస్తున్నారు. ఇలా లేట్ గా నిద్రపోయి.. సూర్యోదయం అయిన తరువాత లేవడం వల్ల చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అదే సూర్యోదయానికి ముందు లేస్తే చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. సూర్యోదయానికి ముందే లేచి.. యోగా, వ్యాయామం వంటివి చేస్తే జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. అలాగే జీర్ణ క్రియ కూడా మెరుగ్గా పనిచేస్తుంది. చాలా మంది సూర్య భగవానుని ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. కనిపించని దేవుళ్ల కంటే కనిపించే సూర్య భగవానుని కొలిస్తే మంచిది. ఉదయాన్నే లేచి ఆ సూర్య కిరణాలను తాకితే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతుంది. రాత్రిపూట ఎంత లేటుగా నిద్రపోయిన.. ఉదయాన్నే సూర్యోదయానికి ముందు నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. పని ఉన్న లేకపోయినా ఉదయాన్నే లేచి రోజంతా ఏం చేయను ప్లాన్ చేసుకుంటే.. అన్ని పనులు కూడా సక్రమంగా జరుగుతాయి.


# మకాడమియా నట్స్ తింటే.. అన్ని సమస్యలకు చెక్




ఆరోగ్యంగా బలంగా ఉండాలని చాలా మంది నట్స్, డ్రై ఫ్రూట్స్ వంటివి ఎక్కువగా తింటారు. అయితే అందరికీ ఎక్కువగా బాదం, జీడిపప్పు వంటివి మాత్రమే ఎక్కువగా తెలుసు. అయితే ఇలా ఎండ పెట్టిన వాటిలో చాలా రకాల నట్స్ ఉన్నాయి. అందులో మకాడమియా నట్స్ ఒకటి. వీటిని డైలీ తింటే బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఫిట్ గా ఉండాలని ఎక్కువ మంది పిస్తా వంటివి తింటారు. అయితే మకాడమియా నట్స్ లో చాలా పోషకాలు ఉన్నాయి. రోజుకి ఒక ఐదు మకాడమియా నట్స్ తింటే ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉంటారు. అయితే మనలో చాలా మందికి ఈ నట్స్ గురించి తెలీదు. చాలా అరుదుగా దొరికే.. ఈ నట్స్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో మరి చూద్దాం. జీడిపప్పు కంటే మకాడమియా నట్స్ లో ఎక్కువగా పోషకాలు, కేలరీలు ఉంటాయి. వంద గ్రాముల మకాడమియా నట్స్ లో 740 కేలరీలు ఉంటాయి. రోజుకి కనీసం నాలుగు నట్స్ తినడం వల్ల తక్షణమే శక్తి లభిస్తుంది. ఇందులో ఎక్కువగా శరీరానికి ఉపయోగపడే కొవ్వులు మాత్రమే ఉంటాయి. బాడీలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. వీటిలో గ్లైసమిక్ ఇండెక్స్ ఉండటం వల్ల షుగర్ వ్యాధి తగ్గుతుంది. అలాగే నీరసం, బలహీనత వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. వీటిని తినడం వల్ల తొందరగా ఆకలి వేయదు. దీంతో ఎలాంటి చిరు తిండ్లు తినాలన్న ఆసక్తి కూడా తగ్గుతుంది. దీనివల్ల బరువు తగ్గుతారు. చిన్న పిల్లల నుంచి పెద్ద వల్ల వరకు అందరు కూడా వీటిని తినవచ్చు. వీటిని తినడం వల్ల అధిక రక్త పోటు, పక్షవాతం వంటి సమస్యలు కూడా రావు. చక్కెర స్థాయిలు పెరగకుండా.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అయితే వీటిని నానబెట్టి మాత్రమే తినాలి. పచ్చిగా అసలు తినకూడదు. తింటే కడుపు నొప్పి వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# బరువు తగ్గడానికి ఏది మంచిది ?

నేటి కాలంలో బరువు తగ్గడం చాలా కష్టమైన పనిగా మారింది. ఆధునిక జీవనశైలి, స్క్రీన్ ముందు గంటల తరబడి కూర్చోవడం, అనారోగ్యకరమైన ఆహారం, ఈ రోజుల్లో నూనె, కారం, క్యాలరీలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం, ఎలాంటి శారీరక శ్రమ చేయకపోవడం వల్ల చాలా మంది స్థూలకాయానికి గురవుతున్నారు.కానీ దానిని నియంత్రించడం చాలా ముఖ్యం. ఊబకాయాన్ని తగ్గించుకోవడం శారీరక సౌందర్యాన్ని కాపాడుకోవడమే కాదు, ఆరోగ్యంగా ఉండేందుకు కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే స్థూలకాయం మధుమేహం, హై బీపీ వంటి అనేక తీవ్రమైన వ్యాధులను కలిగిస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది బరువు తగ్గడానికి డైట్, వ్యాయామం చేస్తున్నారు, అలాగే జిమ్‌కి వెళుతున్నారు. అంతే కాకుండా అనేక పద్ధతులను అవలంబిస్తున్నారు. చాలా మంది అడపాదడపా ఉపవాసం వంటి వాటిని కూడా అనుసరిస్తారు. అలాగే ఆహారం తీసుకోవడం నియంత్రించడం, నడక, పరుగు, యోగా లేదా జిమ్‌కి వెళ్లడం ఇలా ప్రతిరోజు కనీసం 30 నిమిషాల శారీరక శ్రమ చేయడం చాలా ముఖ్యం. అయితే బరువుతను తగ్గించుకోవడానికి సాధారణంగా జాగింగ్ చేయడం మంచిదా, లేదా ట్రెడ్‌మిల్ పై నడవడం మంచిదా అనే విషయాలను మనం తెలుసుకుందాం. బరువు తగ్గడానికి చాలా మంది చాలా రకాలుగా నడుస్తుంటారు. ఏ రకమైన శారీరక శ్రమ అయినా ఏ వయస్సు వ్యక్తి అయినా చేయవచ్చు. ప్రత్యేక పరికరాలు లేదా జిమ్‌కి వెళ్లాల్సిన అవసరం లేదు. నడక ద్వారా బరువు తగ్గడమే కాకుండా, శరీరానికి అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. క్రమం తప్పకుండా నడవడం వల్ల శరీరంలోని కొవ్వు తగ్గుతుంది. జీవక్రియ పెరుగుతుంది. కండరాలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. నడవడం వల్ల శరీరంలో అదనపు కేలరీలు బర్న్ అవుతాయి. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. అందుకే నడక అనేది బరువు తగ్గడానికి మంచి ఎంపికగా చెబుతారు. ఇది జీవక్రియ రేటును పెంచుతుంది. ఇది శరీరం ఎక్కువ కేలరీలు బర్న్ చేయడానికి వీలు కల్పిస్తుంది. అంతేకాకుండా స్వచ్ఛమైన గాలిలో నడవడం వలన మానసిక ఆరోగ్యానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రకృతిలో నడవడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. బరువు తగ్గాలంటే ప్రతిరోజూ కనీసం 30-45 నిమిషాలు నడవాలి. మీకు ప్రతిరోజూ సమయం లభించకపోతే, వారానికి కనీసం 5 రోజులు నడవండి. బరువు తగ్గడానికి, నెమ్మదిగా నడవడం కంటే వేగంగా నడవడం చాలా మంచిది. దీన్నే బ్రిస్క్ వాక్ అని కూడా అంటారు. బరువు తగ్గడానికి ట్రెడ్‌మిల్ పై నడవడం కూడా మంచి ఎంపిక. ఆధునిక జీవనశైలిలో భాగంగా చాలా మంది జిమ్‌లకు వెళ్లడానికి ఇష్టపడతారు. ఇక్కడ ట్రెడ్‌మిల్‌లను ఉపయోగిస్తారు. చాలా మంది ఇంట్లో కూడా ట్రెడ్‌మిల్ చేస్తారు. ట్రెడ్‌మిల్ పై నడవడం వల్ల శరీరంలో ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి, ఇది బరువును తగ్గిస్తుంది. ట్రెడ్‌మిల్ పై రెగ్యులర్‌గా నడవడం వల్ల శరీరంలో ఫ్లెక్సిబిలిటీతో పాటు మోకాళ్లు, చీలమండల కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ట్రెడ్‌మిల్ పై నడిచే ముందు 5-10 నిమిషాల వార్మప్ చేయడం వల్ల కండరాలు వేడెక్కుతాయి.





Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110